# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 11 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


## నేడు ముత్తారంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలానికి నేడు శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు రానున్నారు. ముత్తారం మండలంలోమధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలం లోని దర్యాపూర్ వద్ద రెండు కోట్ల 80 లక్షలతో నిర్మించబోతున్న దర్యాపూర్ సబ్ స్టేషన్, రెండు కోట్ల 20 లక్షలు నిర్మించ బోతున్న పోతారం సబ్ స్టేషన్ ను శంకుస్థాపన చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 2గంటల 30 నిమిషాలకు ముత్తారం తాసిల్దార్ కార్యాలయం వద్ద 18 కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముత్తారం ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవం 20 లక్షలతో జిల్లాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం,12 లక్షలతో లక్కారం అంగన్వాడి భవనం శంకుస్థాపన, డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ముత్తారం మండలంలోని పలు పాఠశాల, అంగన్వాడి రిపేర్లు రెండు కోట్ల 81లక్షలు పనులను,మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు మధ్యాహ్నం 3గంటలకు ముత్తారం మండలం లోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని మొట్ట మొదటిసారిగా ఏఐ కంప్యూటర్ ల్యాబ్ మంత్రి చేతుల మీదుగా ప్రారంభం, పాఠశాల లోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ బుక్స్ పంపిణీ, అడవి శ్రీరాంపూర్ గ్రామంలో టీ ఫైబర్ సిఎస్ఆర్ ద్వారా గ్రామనికి సీసీటీవీ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందిరమ్మ ఇంటి పత్రాల పంపిణీ మంత్రి చేతుల మీదుగా చేస్తారని మంత్రి వ్యక్తిగత పిఏ చంద్రశేఖర్ తెలిపారు.

## దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంపుపై
# సర్కారు ప్రత్యేక దృష్టి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్:** దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపుతో పాటు వారికి జీవనోపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో స్వాతంత్ర సమరయోధుల ట్రస్టీ ఆద్వర్యంలో నడుపుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో ట్రస్ట్ చైర్మన్ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేట శాఖ వారిచే బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు వారికి జీవనోపాధి కల్పించడం కోసం రూ.50 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు చెప్పారు. ఉదాత్తమైన ఉద్దేశంతో మానసిక వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ సభ్యులను మంత్రి అభినందించారు. సేవా భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందన్నారు. తాను మంత్రినయ్యాక కరీంనగర్‌లోని మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పాఠశాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏనాడూ ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది జీత భత్యాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు చోటు దక్కడం వెనుక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషి ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు, దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మానసిక వికలాంగులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి మంత్రిని కోరారు. రాష్ట్ర మానసిక వికలాంగుల శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారని, బాల భరోసా కార్యక్రమంతో ప్రత్యేకంగా సర్వే చేయించి 5 ఏళ్లలోపు దివ్యాంగులైన పిల్లలను గుర్తించి సరైన చికిత్స అందిస్తామన్నారు. సమరయోధుల ట్రస్టు చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మానసిక వికలాలంగుల పాఠశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే తదితరులున్నారు.

## ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీ



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ గారిని కోరారు. దేవాలయానికి సంబంధించి రోడ్డు, అతిథి గృహం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఓదెల ఆలయానికి 4 లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. గతంలో తన హయాంలో దేవాలయానికి విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు :** అనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని, అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహసీల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ మండల కేంద్రంలోని చెక్కపల్లి రోడ్డు సాకలి ఐలమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ సిపిఐ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పూలమాలేసి కార్మికుల మహిళల ఉచిత పథకాలు ఎన్నో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో మహిళలకు అందడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పక్షాన నిర్లక్ష్యం వహిస్తున్నాయని మహిళలకు పూర్తిస్థాయిలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు,ఇండ్లు, వితంతు పెన్షన్లు పూర్తిస్థాయిలో మహిళలకు అందడం లేదని మహిళల పైన అత్యాచారాలు హత్యలు జరుగుతాయని, వీటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎంతో మంది మహిళలు ఇబ్బందులకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా నాయకురాలు కెవి అనసూర్య, తోట కనకయ్య, బావిలాల గణేష్, వావిలాల్ ఎల్లయ్య, వేల్పుల మహేష్, రాముల రాజు, వేల్పుల ఎల్లయ్య, కె.వి వర్ష,ఎండి సలీమా, కర్రి దేవక్క తదితరి మహిళలు పాల్గొన్నారు.



# తల్లిని పట్టించుకోని కొడుకులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల పరిధిలోని భోగంపాడు గ్రామానికి చెందిన కళ్లెం అమృతమ్మ ఇద్దరు కుమారులు తనను పట్టించుకోకుండా పోషించడం లేదని ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీవో, ఆర్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ జ్యోతి, సఖి కౌన్సిలర్ పద్మావతి, డిహెచ్‌డబ్ల్యు జెండర్ స్పెషలిస్టు కవితలు గ్రామంలోని ఆమె నివసిస్తున్న గుడిసెను సందర్శించారు. అమృతమ్మ భర్త చిన్న రాజిరెడ్డి 10 సంవత్సరాల క్రితం మరణించారు. తన ఇద్దరు కొడుకులు కళ్లెం తిరుపతిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి నుంచి ఎలాంటి ఆదరణ పొందక ఎడ్ల దొడ్డిలో జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సంధర్భంగా అధికార బృందం ఆమె కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ ఘటన పట్ల అధికారులు పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమ విభాగం అమృతమ్మకు సహాయం చేయడానికి తగిన చర్యలు చేపట్టనున్నారు.



## అథ్లెటిక్స్ పోటీల్లో మానేరు విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ అర్బన్ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన అర్బన్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక మానేరు పాఠశాలకు చెందిన విధ్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన సిహెచ్ అభిగ్న 3 కిలోమీటర్ల రేస్ వాక్‌లో బంగారు పతకం, వి.అఖిరానందన్ 3 కిలోమీటర్ల రన్నింగ్‌లో రజత పతకం, కె.సాత్విక 800 మీటర్ల రన్నింగ్‌లో కాంస్య పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విధ్యార్థులను మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విధ్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కడారి సునీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శైలజ, పిఇటిలు సిలివేరి మహేందర్, తిరుపతి, స్వామి, జహేద ,ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు బుధవారం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. బుధవారం బాలికలకు అండర్ 14, 17 కేటగిరీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మండల విధ్యాధికారి రవీందర్ అధ్యక్షతన ముఖ్య అతిధులుగా జిల్లా క్రీడల యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, మండల ఎస్ఎజిఎఫ్ కార్యదర్శి రమేష్‌లతో కలిసి ప్రారంభించారు. ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిడిలు సౌజన్య, స్వాతి, శ్రీనివాస్, సంతోష్, అశోక్, గౌతంరెడ్డి, వినయ్ తదితరులున్నారు.

## దశలవారీగా యూరియా బస్తాలను సరఫరా చేస్తాం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని పిఎసిఎస్‌లకు సరఫరా చేయడం జరుగుతుందని , రైతులు అధైర్యపడొద్దని హుజురాబాద్ ఏడిఏ సునీత అన్నారు. బుధవారం జమ్మికుంట మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని ఆమె సందర్శించి యూరియా అమ్మకాల సరళిని సమీక్షించారు. మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, ఏఈవో రాజేస్ అచ్యుత్ తదితరులున్నారు.

## నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వెండింగ్ జోన్స్ ఆక్టివిటీ జరిగేలా చూడాలని స్ట్రీట్ వెండర్లకు వీటిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం వంద రోజుల కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షతన నగర వెండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెడ్ జోన్, అంబర్ జోన్, గ్రీన్ జోన్లలో వెండర్స్ ఆక్టివిటీ, ఫుట్‌పాత్ రోడ్డు ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలు, వీధి వ్యాపారులకు జీవిత బీమా సౌకర్యం తదితర అంశాలపై కమిటీ సభ్యులు, అధికారులతో కమిషనర్ సుధీర్ఘం చర్చించారు. పలు సూచనలు చేస్తూ టౌన్‌ప్లానింగ్ మెప్మ, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గుర్తించిన జోన్ల వారీగా వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాన్నారు.నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతిలో త్వరలోనే వీధి వ్యాపారులకు ఇన్సూరెన్స్ చేసేలా క్యాంపు ఏర్పాటు చేయాలని మెప్మా సిబ్బందిని ఆదేశించారు. గ్రీన్ జోన్లుగా గుర్తించిన పద్మానగర్ సమీకృత మార్కెట్ ,బీట్ మార్కెట్, ఉమెన్స్ కాలేజీ బ్యాక్ సైడ్ రైతు బజారు మాత్రమే వ్యాపారం చేసేలా చూడాలన్నారు. రెడ్, గ్రీన్, అంబర్ జోన్లలో టౌన్ ప్లానింగ్ అధికారులు సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్‌పాత్, రోడ్డు ఎంక్రోజ్‌మెంట్లపై ట్రాఫిక్ పోలీసు, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో ప్రతి రోజు డ్రైవ్ చేపట్టాలన్నారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తే వారి బండ్లను సీజ్ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాధర్, మొహియొద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, డిసిపి బషీరొద్దీన్, డిఎంహెచ్‌వో, ట్రాఫిక్ ఏసిపి స్వామి, ట్రాఫిక్ సిఐ, టౌన్ ప్లానింగ్, మెప్మా, రెవెన్యూ అధికారులున్నారు.





## జ్యోతిబాపూలే కూడలి సుందరీకరణకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ప్రారంభించామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్‌బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని, విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు, పూలే అభిమానులు ఎప్పటి నుంచో అడుగుతున్నారని, అంతేకాకుండా శాతవాహన యనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని, అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దన్నసింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, ఎండి చాంద్, మల్లిఖార్జున్, వరాల నర్సింగం, అస్థాపురం తిరుమల, ఊరడి లత, సుతారి లచ్చన్న, నాగి అశోక్, స్వప్న, శ్రీధర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న, బూర్గుపల్లి రవీందర్, పిట్టల నర్సయ్య, పిఎల్ నర్సయ్య తదితరులున్నారు.



## వేములవాడ పట్టణానికి మరో మైలురాయి

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తిప్పాపూర్ వద్ద మూలవాగు పై మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణ అభివృద్ధిలో కీలకంగా నిలిచే ఈ ప్రాజెక్టు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ, కృషి ఫలితంగా రూపుదిద్దుకుంటోంది. ప్రాజెక్టు ప్రారంభ దశలో భాగంగా, పిల్లర్ల వద్ద జెసిబీలతో భూమి చదును చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ బ్రిడ్జి పూర్తయిన తర్వాత పట్టణంలోని రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు తెలిపారు. తిప్పాపూర్, పరిసర గ్రామాలు, పట్టణంలోని అనేక కాలనీలకు ఈ బ్రిడ్జి ప్రధాన మార్గంగా ఉపయోగపడనుంది. గతంలో ఈ ప్రాంతంలో వర్షాకాలంలో రాకపోకలు అంతరాయం కలిగించేవి. అయితే, మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తరువాత ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. రోడ్లు, డ్రైనేజీ, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు వేగంగా పూర్తి చేయిస్తాం అని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ పనుల ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న స్వప్నం సాకారం అవుతోంది అంటూ ఆనందం వ్యక్తంచేశారు.




## ఓటర్ తుది జాబిత విడుదల

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుదవారం ఓటర్ తుది జాబితను ఎంపిడీవో కృష్ణాప్రసాద్ విడుదల చేశారు.మండలంలోని13 ఎంపిటిసి స్థానాలకు జరిగే ఎన్నికల కోసం ఓటర్ జాబితాను తయరు చేసినట్లు ఆయన పేర్కొనారు.ఈ ఓటర్ జాబితను అన్ని గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉంచనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కొత్తగట్టు,కేశవపట్నం,మొలంగూర్,ఎరడపల్లి,తాడికల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు,స్కావెంజర్ లకు బుదవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకుడు జగదీశ్వర్,హెచ్ఎంలు సుభాస్ నీరజ,రామస్వామి,వైష్ణవి,సుధారాణి,తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** గిరిజన సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని కోరుతూ డివైఎఫ్ఐ, గిరిజన సంఘం నగర కమిటీల ఆద్వర్యంలో గిరిజన సంక్షేమ అధికారి సంగీత, అసిస్టెంట్ సంక్షేమ అధికారి దివాకర్‌లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా గిరిజన సంఘం నగర అధ్యక్షుడు ఎం.ప్రకాష్, డివైఎఫ్ఐ నగర నాయకులు శివ, కృష్ణ, గోపీచందర్, సాయికిరణ్, రవికుమార్‌లు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలన్నారు. గత 18 సంవత్సరాలుగా అద్దె భవనాల్లో ఉంటూ సుమారు 500 మంది విధ్యార్థులు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజన విధ్యార్థులు చదువుకుంటున్నారని, జిల్లా అధికారులు గిరిజన సంక్షేమ హాస్టళ్లను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని అధికారులను డిమాండ్ చేశారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని ఫాతిమా అడోరేషన్ సొసైటీ ప్రతినిధి సిస్టర్ జనే మేరీ అన్నారు. కరీంనగర్‌లోని ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆద్వర్యంలో బుధవారం విధ్యార్థులకు 105 మంది నోట్‌బుక్స్, డ్రెస్, బ్యాగ్స్, పెన్స్, పెన్సిల్, స్కేల్ తదితర సామాగ్రి పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా లయోలా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్ హాజరయ్యారు. హార్టికల్చర్ డివిజనల్ అధికారి రోహిత్, సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేష్, స్రవంతి, మౌనిక, సరిత, జమున తల్లిదండ్రులున్నారు.

## ఎంపి నిధులతో బోరు మోటార్లు మంజూరు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి కనగర్తి, సిరిసేడు, సీతంపేట, శ్రీరాములపల్లి గ్రామాల ప్రజల సౌకర్యార్థం 7 బోర్లను కరీంనగర్ ఎంపి నిధులతో వేయించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు. పాతర్లపల్లి వైకుంఠధామం, కనగర్తి పెద్దమ్మ తల్లి గుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో ఎంపి నిధులతో బోర్ వేయించి మోటార్లను బిగించడం జరిగిందని పేర్కొన్నారు. అబ్బిడి చంద్రారెడ్డి, చల్లూరి కుమార్, బైరెడ్డి తిరుపతి రెడ్డి, కొడారి అయ్యప్ప, బైరెడ్డి ప్రణీత్ రెడ్డి, కోడం బిక్షపతి, కోడం సమ్మయ్య, కారోబార్ రామ్, తిరుపతి, రామ్ సమ్మయ్య తదితరులున్నారు.

# ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృత్తం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన మహత్తర చారిత్రాత్మకమైన పోరాటంలో పీడిత వర్గాలకు అండగా నిలబడి పోరాడిన ధీర వనిత కామ్రేడ్ ఐలమ్మ అన్నారు. అయిలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని గుర్తు చేశారు. ఒక కులానికో, ఒక మతానికో సంబంధించిన వనతిగా చూడొద్దని, పీడిత ప్రజల పక్షాన సాయుధ పోరాటం నడిపిన గొప్ప యోధురాలన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనిఆవస్, కోనేటి నాగమణి, డి.నరేష్ పటేల్, నాయకులు కాల్వ సురేష్, రాజు, తిప్పారపు సురేష్, అజయ్, రాయికంటి శ్రీనివాస్, ఎస్.రోజా, దేవేంద్ర, శివ ప్రకాష్, కృష్ణ, సాయికిరణ్ తదితరులున్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శమని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్ అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కులసంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహసవీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘా లప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పాల్గొని న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఈ లోక్ అదాలత్ రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. కక్షిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## మెడికల్ క్యాంపు

**ప్రజాపక్షం/మాక్లూర్:** జాతీయ సేవా పథకం శీతకాల శిబిరంలో భాగంగా 3వ రోజు యూనిట్ 1 వాలంటీర్ సన్‌రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను ముత్యంపల్లిలో నిర్వహించామన్నారు. యూనిట్ 2 వాలంటరీస్ అమ్రాద్ గ్రామంలో పరిశుభ్రత చెట్లను అందజేయటం, చెట్లను నాటించామన్నారు. కార్యక్రమంలో యూనిట్ 1, 2 ప్రోగ్రాం అధికారులు మాధవి, మమత పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి ,మహిళ చైతన్యానికి ప్రతీక అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో బుధవారం ఉద్యమకారిణి ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు.బడుగు జీవుల అస్తిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ అన్నారు .ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న ,ఏఎంసీ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు ,జేరిపోతుల కొముర‌య్య ,రజక సంఘం అధ్యక్షుడు కలకోట సత్యం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్ ,కట్కూరి రామయ్య ,శాతల్లా వెంకటేష్ ,తాడూరి సంజీవ్ ,కట్కూరి మహేష్ ,నలువాల రమేష్ ,మనోజ్ ,తిరుపతి పాల్గొన్నారు.

## ఎడపల్లిలో



**ప్రజాపక్షం/ఎడపల్లి:** మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని దొరల పాలనను ఎదురొడ్డిన వీరవనిత చాకలి ఐలమ్మ అని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. 1919వ సంవత్సరంలో వరంగల్ జిల్లాలో పుట్టిన చిట్యాల చాకలి ఐలమ్మ నిమ్న జాతిలో ఆణిముత్యమని, రజాకార్ల పాలనలో వారి అరాచకాలపై ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత అని కొనియాడారు. అగ్ర కులాలను దొర అని పిలిపించుకునే సంస్కృతికి చమరగీతం పాడి, భూ పోరాటం నిర్వహించిన గొప్ప పోరాట యోధురాలు అని అన్నారు. ఆమె చేపట్టిన భూ పోరాటం మొదలు సాయుధ పోరాటం వరకు సుమారు పది లక్షల ఎకరాలను పంపిణీ చేసి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, సంఘం సభ్యులు మల్లెపూల భాస్కర్, నాగయ్య, సాయిలు, నరేందర్, హన్మండ్లు, గంగ శేఖర్, లింగవ్వ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు సమయాల్లో సమర్థవంతంగా సేవలందించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. మాస్టర్ ట్రేనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదురుగు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిసారు. జిల్లాలో 300 మంది ఆపదమిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా వారిలో జిల్లా నుండి ఐదుగురికిన, ఖమ్మం జిల్లా నుండి ఐదుగురు, నల్గొండ నుండి 10 మందిని మాస్టర్ ట్రేనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్‌వి ముండ్కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణనందించారు. జిల్లా నుండి ఎన్.సురేఖ, జె.జమున, బి.రాజు, టి.వెంకటేష్, సునీల్‌లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ వారిని అభినందిస్తూ మాస్టర్ ట్రేనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలోనేర్చుకున్న అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రతిచోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున విపత్తు సమయాల్లో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణనందించటం జరుగుతుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రేనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి ప్రాణ నష్టాన్ని ఎలా నివారించానే అంశాలపై మెలకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలే సమర్థవంతంగా సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను మాస్టర్ ట్రేనింగ్‌లో నేర్చుకున్న అంశాలపై వివరాలు పంచుకున్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ డీసెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలో బుధవారం ప్రతిమ జంక్షన్‌లోని తెలంగాణ ఉద్యమకారురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్బంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని వారిని స్మరించుకోవాలన్నారు.

చిట్యాల ఐలమ్మకు ఐద్వా ఘన నివాళులు

**కరీంనగర్‌సిటీ:** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటారన్నారు. ఇప్పటికీ అనేక రూపాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా టౌన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకురాలు పాండురంగ దేవేంద్ర తదితరులున్నారు.

### శంకరపట్నం లో

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. శంకరపట్నం బిజెపి శాఖ ఆద్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణారెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలిపారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివెల్లి సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు దశరాపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు ఎల్కపల్లి సంపత్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, కేంద్ర ఇంచార్జి రాచమల్ల శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

### ఇల్లందకుంటలో

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో రజక సంఘం ఆద్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రజక సంఘం నాయకులు ఎల్లయ్య, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, తదితరులున్నారు.

### పెద్దపల్లి టౌన్‌లో

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** బుధవారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక,మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ తనను స్ఫూర్తిని తీసుకొని తెలంగాణ సాయుధ పోరాట వహిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితను, చాకలి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందంజగా ఎదగాలను ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం ఏ సమద్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శారద మరియు ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### వేములవాడ టౌన్‌లో

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థం రాజు, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్, మ్యాకల శ్రీనివాస్,కృపాల్,పర్వేజ్, అంజత్ పాషా,అంజయ్య,దేవరాజు,అరుణ్, పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** న్యాయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పెద్దపెల్లి బార అసోసియేషన్ సభ్యులు బుధవారం రోజున జిల్లా కోర్టు ఎదురుగా విధులు బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8వ మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు జహీర్, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుడు ఇజ్జగిరి మనోజ్ ల పైన జరిగిన దాడులను ఖండిస్తూనామని, అదేవిధంగా మా యొక్క న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఆమోదించి అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కోటగిరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, జాయింట్ సెక్రటరీ టి అశోక్, ట్రెజరర్ గౌరిశెట్టి సత్యనారాయణ, సీనియర్ ఈసీ సభ్యులు సంద మొగిలి, జూనియర్ ఈసీ సభ్యులు ఆసరి రమేష్, మౌటం శ్రీనివాస్ గౌరవ సభ్యులు బొంకురి సంతోష్ , ఎస్ వెంకటేష్, కోట సురేందర్, జాపతి రాజేశం, రాచూరి శ్రీకాంత్, ఎస్ మల్లేశం, కొండ బత్తుల ఆంజనేయులు ,మహమ్మద్ ఇమ్రాన్, వడ్ల కొండ రమేష్, కుడికియాల శ్రీధర్, అబ్దుల్ మనన్, రెడ్డి నరసింహా, ఎస్. శ్రావణ్ కుమార్ , బండారి రమేష్, కుమార్ సంతోష్, కంది అనిల్, పొలగాని సతీష్, రాజు కార్తీక్, సాబోలు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డకు చెందిన నరేష్ అనే వ్యక్తి బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. నరేష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. నరేష్ మృతి పట్ల ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం తెలిసింది. మృతుడు నరేష్ కి ఇద్దరు కూతుర్లు తోపాటు భార్య స్వాతి ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## జిల్లాస్థాయి క్రీడలకు నోబెల్ హై స్కూల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలలో నోబెల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని ఎన్ రిషిక శ్రీ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రణీత తెలిపారు.మంగళవారం రోజు జరిగిన పెద్దపల్లి జోనల్ స్థాయి పోటీలలో నోబెల్ హైస్కూల్ లో 8th తరగతి చదువుతున్న విద్యార్థిని N. రిషిక శ్రీ కబడ్డీలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని కరస్పాండెంట్ మోహన్ రాజా, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

## సంస్థాగతంగా బిఎస్పి బలోపేతం కోసం పని చేయాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సంస్థాగతంగా బలోపేతానికి పార్టీ శ్రేణులు పని చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రాజనర్సయ్య మాట్లాడుతూ పార్టీ నిర్మాణ పనివిధానం, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం నాయకులు నియోజకవర్గల వారీగా కార్యాచరణ రూపొందించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. భూస్వాముల, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార వైపు అడుగులు వేయాలని సూచించారు. రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని అసెంబ్లీ ఇంచార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, ప్రధాన కార్యదర్శులు మారపెల్లి రవికుమార్, సాతురి అనిల్, నాయకులు బోయిని, ఇరుగురాల సదానందం, కోటపర్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాలగుండ్లపల్లి గ్రామాలలో మహిళల్లో పునరుత్పత్తి ఆరోగ్యం, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యం, వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయం. ముఖ్యంగా బాల్య వివాహాలు, గృహ హింస, పనిచేసేచోట లైంగిక వేధింపుల వంటి సున్నితమైన అంశాలపై సమాచారం అందించడం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే, ప్రభుత్వ పథకాలైన మిషన్ శక్తి, బేటి బచావో బేటి పడావో గురించి, ఇంకా సఖి,అంగన్వాడీ కేంద్రాల సేవలు, హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి వివరించడం ద్వారా మహిళలకు సహాయం అవసరమైనప్పుడు ఎవరిని సంప్రదించాలో స్పష్టత వస్తుంది. ఈ విలువైన సమాచారాన్ని ప్రజలకు అందించినందుకు ధన్యవాదాలు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మహిళా సాధికారతకు, వారి సంక్షేమానికి చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో నశా ముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు శ్రవణ్, శ్యామల, హరీష్ ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ మదీనా మస్జిద్ హాల్ ఫ్లెక్సీ వివాదం

**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో మదీనా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో హాల్ నిర్మాణ అభివృద్ధి నిధుల మంజూరు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కమిటీకి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. మైనార్టీ వర్గాల అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. అయితే ఈ వేడుకలో మదీనా మస్జిద్ కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదానికి దారితీశాయి. మదీనా మస్జిద్ కమిటీ అధ్యక్షుడి తో పాటు కార్యవర్గ సభ్యుల ఫోటోలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల ఫోటోలు మాత్రమే ఉంచడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. "మదీనా మస్జిద్ వేములవాడ" పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో కమిటీ సభ్యులను విస్మరించడం పెద్ద తప్పిదమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు పర్వేజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసినా కృషిని మేము స్వాగతిస్తామని, మదీనా మస్జిద్ పేరిట పెట్టిన ఫ్లెక్సీల్లో కమిటీ సభ్యుల ఫోటోలు లేకపోవడం సిగ్గుచేటు. మస్జిద్ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యవర్గ సభ్యుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు.




## ఇజ్రాయెల్ మంత్రి పర్యటనపై నిరసన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఇజ్రాయిల్ దేశ ఆర్థిక మంత్రి బెజాలేల్ స్మొట్రిక్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ప్లేకార్డులు పట్టుకుని నాయకులు నిరసన చేపట్టారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అనుసరిస్తున్న విధానాలను ఖండిస్తూ ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండకు నిరసనగా ఆ దేశంతో ఉన్న అన్ని సంబంధాలను భారత ప్రభుత్వం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఇ.నరేష్, నాయకులు ఎం.దుర్గయ్య, జి.మల్లేశం, ఎం.కొమురయ్య, కె.ధర్మేందర్, సదానందం, ఈదునూరి బాబు, ప్రేమ్ కుమార్, తిరుపతి, శ్రీనివాస్, పోచంలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం మోదీ డబ్బులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వ మోడీ డబ్బులు అందుతున్నాయని బీజేవైఎం మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీశ్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు హరీశ్‌రావు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది ఏళ్లలో 4 కోట్ల ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కుట్రతో ఇందిరమ్మ పేరు పెట్టిన మోడీ ప్రభుత్వం ప్రతి ఇంటికి 1 కోటి 11 లక్షలు రూపాయలు ఇస్తుందని. దాంతోపాటు ఇంకోరూ 15 వేల రూపాయలు ఆదా అయ్యేందుకు సిమెంట్ స్టీల్ పై జిఎస్టి తగ్గించి మెయిల్ చేసిందని. ప్రతి పేద ఇంటికి మోడీ ఇప్పటికే రూ 1 కోటి 26 లక్షలు ఇచ్చిందన్నారు.

అంతేకాకుండా మధ్యతరగతి వారికి హోమ్ లోన్ ఇంట్రెస్ట్ పై సబ్సిడీ (సి ఎల్ ఎస్ ఎస్) పథకం కూడా మోదీ ప్రభుత్వం ఇస్తుందని పట్టణ ప్రాంతాల్లో రోడ్డు. పీఎం సడక్ యోజన. టాయిలెట్స్,పీఎం స్వచ్ఛభారత్. పట్టణంలో పీఎం ఎల్ఈడి బల్బులు, వైకుంఠధామం, హరితహారం,విద్యా నవోదయ,పీఎం శ్రీ పాఠశాలలు. మహిళా పొదుపు సంఘాల రూ.20 లక్షల రుణం ఇలాంటి అనేక పథకాలతో గ్రామీణ భారతాన్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తుంది. మోదీ ప్రభుత్వం అని పేర్కొన్నారు.

## పారిశుద్ధ కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ కమిషనర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గత కొంతకాలంగా పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఆరేపల్లి చంద్రయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యం వల్ల చనిపోగా బుధవారం రోజున వారి కుటుంబాన్ని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.

మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది మరియు వార్డ్ ఆఫీసర్ల తరపున 20,000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మనోహర్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్,కుమార్ ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16న జాబ్ మేళా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపెల్లి జిల్లా నందు గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 16న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో 20 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు బైక్, పాన్ కార్డు, ఆండ్రాయిడ్ మొబైల్ తప్పనిసరిగా ఉండాలని, పోస్టులకు ఇంటర్ , డీగ్రి, ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8096434123, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల తుది ఓటర్ జాబితా విడుదల

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా తుది ఓటర్ జాబితా ను బుధవారం ఎంపిడివో స్వాతి మండల పరిషత్ కార్యాలయం లో ప్రదర్శించారు.ఇప్పటికే దీని పైన ఈ నెల 2 వ తేదీన మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి,అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితాను సిద్ధం చేసి ప్రదర్శించమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపివో ప్రవీణ్,మండల పరిషత్ పర్యవేక్షకులు నాగరాజు,సీనియర్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని మ్యాడంపెల్లి 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో గురువారం విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కో ఏఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ మరమ్మత్తుల వల్ల మండలంలోని తక్కళ్లపెల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల మ్యాడంపల్లి గ్రామ వ్యవసాయబావులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు.ఈ విద్యుత్తు అంతరాయనికి వినియోగదారులు ,రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల సంబరాలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ తరపున పోటీచేసిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికపట్ల బుధవారం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు మాట్లాడుతూ ఇండియా కూటమి పక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై ఆయన ఘన విజయం సాధించడం శుభపరిణామమన్నారు. రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 300 ఓట్లు పొందారని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణ ప్రజాజీవితంలో గొప్ప అనుభవం దేశ పురోగతికి గణనీయంగా దోహదపడుతుందన్నారు. విజయవంతమైన ప్రభావంతమైన పదవీకాలం కోసం మీకు మా భారత్ సురక్ష సమితి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మీ, గంగ్ర ప్రసాద్‌రావు, మ్యాన మహేష్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, ఎడమల వెంకట్‌రెడ్డి, అనపురం శ్రీధర్, గాదాసు భూమన్న, బండారి మల్లిఖార్జున్, వీరన్న కొత్తకొండ బాలన్న, విఠల్ సిరిపురం గంగారాం, పరకుశం నరేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేద్దాం



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా నిజామాబాద్ ప్రజలకు పరిశుద్ధమైన నీటిని, పరిశుద్ధ వాతావరణమును అందిద్దామని, గడిచిన వందరోజులు ఒక యజ్ఞంగా స్ఫూర్తిని నింపుకొని పనిచేశాము, అదే స్ఫూర్తిని నిరంతరం ప్రజలకు అందిద్దామని నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం రాష్ట్ర మునిసిపల్ శాఖ ఇచ్చిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందరోజుల కార్యక్రమంలో పనిచేసిన నిజామాబాద్ మునిసిపల్‌కు సంబంధించిన వివిధ శాఖల సిబ్బందిని శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల పారిశుద్య కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన నిజామాబాద్ కార్పొరేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వందరోజుల స్ఫూర్తితోనే ఇక ముందు కూడా నిజామాబాద్ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాద వాతావరణాన్ని అందిద్దామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్, డిప్యూటి కమిసనర్, అసిస్టెంట్ కమిషనర్, డివైఇఇఎస్, ఏ.ఇ.ఎస్, శానిటేషన్, ఇంజనీరింగ్, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13న మూడవ జాతీయ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టులలో ఉన్న కేసుల పని భారాన్ని తగ్గిస్తు, కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించుటకై, ప్రజలకు డబ్బు వృధా, కాలం వృధాను అరికట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో సుప్రీంకోర్టు నిర్దేశం మేరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరత లక్ష్మి అన్నారు. బుధవారం కోర్టు సముదాయంలోని న్యాయమూర్తి చాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని ప్రజలకు మేధావులకు విన్నవించేది ఏమనగా లోక్ అదాలత్‌లతో కోర్టులపై పని భారాన్ని తగ్గించుటకు, కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించే దిశగా కుటుంబ పరమైన, వినియోగదారులకు సంబంధించిన, ప్రమాదాలకు, భూ తగాదాలకు, బ్యాంకుల, ఇన్సురెన్సు కంపెనీలకు సంబందించి ఇతరత్రా పరిస్కారానికి నోచుకోదగిన అన్ని కేసులను రాజీమార్గం ద్వారా తమ యొక్క కేసులను పరిష్కరించటానికి ఈనెల 13వ తేదీన మూడవ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్లో జాతీయ లోక్ అదాలత్‌కై మొత్తం 18 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిజామాబాద్‌లో 11 బెంచ్‌లు, బోధన్‌లు నాలుగు, ఆర్మూర్‌లో మూడు బెంచ్‌లు ఏర్పాటు చేసినట్టు అన్నారు. నిజామాబాద్ జిల్లాలో గత జాతీయ లోక్ అదాలత్ ద్వారా 29 వేల పైచిలుకు కేసులను పరిష్కరించడం జరిగిందని, మూడవ జాతీయ లోక్ అదాలత్ ద్వారా అంతకుమించిన కేసులను పరిష్కరించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే కటుంబ, ఆక్సింటల్, బ్యాంక్ ఇన్సురెన్సులకు పలు శాఖలకు సంబంధించిన కేసులను, సివిల్ విభాగాలలో సైతం పరిష్కారానికి నోచుకోతగిన కేసులను గుర్తించి ఆయా కక్షిదారులకు నోటీసులను పంపించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 13వ తేదీన మూడవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ సందర్భంగా వార్తా పత్రికలు, కరపత్రాలు, లౌడ్ స్పీకర్లు తదితర ఇతర మాధ్యమాల ద్వారా విశేష ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. మేదావులు,జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను పరిష్కరించుకొని, యావత్ కుటుంబం, పరివారం సత్వర న్యాయాన్ని పొంది ఆనందంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ సాధికార సంస్త సెక్రెటరీ ఉదయ భాస్కర్, సుబేదారి రాజ్‌కుమార్, ఏవో శైలజ, డిఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** భగత్‌సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం బాస్కర్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం బాబు జగ్జీవన్ చౌక్‌లో స్టాప్ డ్రగ్స్‌స్టార్ట్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి భగత్‌సింగ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చౌక్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించనున్న భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ స్టార్ట్ స్పోర్ట్స్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడవి దిగంబర్, మెస్రం విలాస్, బబ్లూ, శ్రీదర్, పోచన్న, సురేష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర బాలల పథకం(మిషన్ వాత్సల్య), సఖి, హబ్, నాసాముక్త్ భారత్‌లు సంయుక్తంగా బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బాలల పరిరక్షణ అధికారి కనక రాజు మాట్లాడుతూ, బాలలకు విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాలు, హక్కులు ఉన్నాయని, వీటిని కాపాడటం ద్వారా వారి సంపూర్ణ వికాసం సాధ్యమని తెలిపారు. బాలికల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, సమతుల ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వివరించారు. బాలల హక్కులు, ఆరోగ్య సంరక్షణ ద్వారా సురక్షిత, ఉన్నత భవిష్యత్తును నిర్మించవచ్చని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. బాలలు ఎదుర్కొనే సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో స్వరూప, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో పిడుగుపాటు

**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్‌లో చిన్నపాటి వర్షం తో అకస్మాత్తుగా పిడుగుపాటు చోటుచేసుకుంది.పిడుగు ఒక ఇంటిపై పడటంతో ఇంట్లో ఉన్న టెలివిజన్, ఫ్రిజ్, ఫ్యాన్స్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయి. ఇంటి పైభాగంలోని గోడకు పిడుగు తగలడంతో కొంత భాగం కూలిపోయింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే, ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం ఊరట కలిగించింది. వర్షాకాలంలో పిడుగుపాట్లు ఎక్కువగా సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కరాటే పోటీల్లో రామగుండం విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/రామగుండం :** కరీంనగర్ రెవెన్యూ గార్డెన్‌లో జరిగిన 3వ రాష్ట్రస్థాయి ఓపెన్ టూ ఆల్ స్టైల్ కుంగుపూ, కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. 6వ తరగతి విద్యార్థి ప్రసన్న కుంగుపూ స్పారింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా, 6వ తరగతి విద్యార్థులు యశ్వంత్ ద్వితీయ స్థానం పొంది వెండి పతకం, మనాన్ తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించారు. విజేతలను, కరాటే శిక్షకుడు శానగొండ శ్రీనివాస్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా శారద, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యేతో మాట్లాడతా... సమస్యలు పరిష్కరిస్తా!

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని అయోధ్య నగర్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ బుధవారం సాయంత్రం పర్యటించారు. కాలనీలో పర్యటించి ప్రజల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అయోధ్యనగర్‌లో నెలకొన్న ప్రధాన సమస్యల గురించి కాలనీవాసులు వివరించారు. రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు, వీధి దీపాలు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాలనీకి అనుకొని ఉన్న గుట్ట పైనుంచి వరద నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతున్నదని ప్రతి ఏటా వర్షకాలంలో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి కాలనీ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని మనాలి ఠాకూర్ ప్రజలకు హామినిచ్చారు.

## ఉచిత వైద్య శిబిరం...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని అడవిపదిర గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట వారి సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ జి అభినయ్, చింతోజు భాస్కర్, డాక్టర్ సురేంద్రబాబు పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి సుప్రియ స్త్రీల వైద్య నిపుణులు, డాక్టర్ చైతన్య శ్రీ, డాక్టర్ నాగార్జున కిడ్నీ వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు తగిన సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇట్టి వైద్య శిబిరంలో 100కు పైగ గ్రామ ప్రజలు పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు.

## నిజాంసాగర్ రూట్‌లో బస్సు సర్వీసులు ప్రారంభం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** గత కొన్ని వారాల క్రితం కురిసిన భారీ వర్షాలకు నిజాంసాగర్ మండలంలో బొగ్గుగుడిసె చౌరస్తా వద్ద రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగించింది. దీంతో 18 రోజుల నుండి రాకపోకలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. నిజాంసాగర్ మీదుగా బోధన్, నిజామాబాద్, బాన్సువాడ, మెదక్, నర్సాపూర్, హైదరాబాద్ బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. ఈ రూట్లలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. ధ్వంసమైన రోడ్లు బుధవారం మరమ్మతు పనులు పూర్తికావడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. కాగా కామారెడ్డి నిజాంసాగర్ రూట్లలో ఇంకా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జహిరాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ బస్సులు ప్రారంభంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కాగజ్‌నగర్‌లోని డయాలసిస్ సెంటర్‌ను విస్తరించాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**కాగజ్‌నగర్‌లోని డయాలసిస్ సెంటర్‌ను విస్తరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సిర్పూర్ ఎంఎల్‌ఏ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు కోరారు. బుధవారం ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంత్రిని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోకవర్గానికి చెందిన 90 మంది కిడ్ని రోగులకు డయాలసిస్ అవసరం ఉందని



ప్రస్తుతం కాగజ్‌నగర్ డయాలసిస్ సెంటర్‌లో 5 పడకలు మాత్రమే ఉన్నాయని దీనిని 10 పడకలుగా దీనిని విస్తరించాలని కోరారు. అదే విధంగా కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో డయాలసిస్ సెంటర్ మంజూరు చేయాలని కోరినట్లు ఎంఎల్‌ఏ తెలిపారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన మంత్రి వైద్య ఆరోగ్య కార్యదర్శికి తగు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎల్‌ఏ వెంటన సిర్పూర్ మాజీ జడ్‌పిటిసి నీరటి సత్యనారాయణ ఉన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలి

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్:** మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని ఎస్‌ఐ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లూరు గ్రామంలో నిషా జోష్రీ, జగేంద్ర కుమార్ జోష్రీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో గిరిజన కుటుంబానికి చెందిన ఆత్రం అరుణకు ఆయన కుట్టుమిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఈ కుట్టుమిషన్ ద్వారా ఆత్రం అరుణ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అమిత్ జోష్రీ, మాజీ సర్పంచులు దుర్గం రాజన్న, భుజంగరావు, మాజీ మండల కోఆప్షన్ సాజిత్, ట్రస్ట్ సభ్యులు గడ్డం మహేష్ గౌడ్, రాజా గౌడ్, తిరుమల గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా ప్రదర్శించిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** కాగజ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఓటర్ల తుది జాబితాను ఎంపిడిఒ కోట ప్రసాద్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ మేరకు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 9న వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని వాటిని సవరణ చేసి బుధవారం ప్రాదేశిక నియోకవర్గాల వారిగా జిల్లా ఎన్నికల అధికారి ఆమోదించిన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సోయబ్, కంప్యూటర్ ఆపరేటర్ ముబిన్‌పాషా, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:**దివంగత మహానేత ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు 26వ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 15 నుండి 18వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని సిర్పూర్ ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్‌లో జరిగే ఈ పోటీలకు అర్హత గల టీమ్‌లు ఫారం పూర్తి చేసి ఈనెల 13 లోగా నిర్వాహకులకు పంపించాలని అన్నారు. పూర్తి వివరాలకు మోని సెల్ సెం. 85 19961666, కౌశిక్ సెల్ నెం. 7386 476917లను సంప్రదించాలని వారు కోరారు.

## గురుకుల విద్యార్థుల చదువుకు అంతరాయం



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భవనం పెచ్చులు ఊడిపడటంతో అధికారులు పాఠశాలను మూసివేసి, విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు పంపించారు. దీనితో విద్యార్థులు మానసిక ఆందోళనకు గురై చదువుపై ఆసక్తి కోల్పోతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు పాఠశాల వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పునరుద్ధరించే వరకు, తాత్కాలికంగా పాఠశాల ప్రాంగణంలోనే షెడ్లను ఏర్పాటు చేసి తరగతులను నిర్వహించాలని కోరారు.ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడిన తహసీల్దార్ రహీముద్దీన్, గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, పదిహేను రోజుల్లో విద్యార్థులందరినీ ఒకేచోట చేర్చి, కాగజ్‌నగర్‌లో తాత్కాలిక వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ, ఇప్పటికే మూడు నెలల పాటు చదువు కోల్పోయామని, ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సింగరేణిలో రక్షణ ప్రమాణాలు పాటించాలి: జిఎం శ్రీనివాస్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్‌కె 7 గనిలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2023 వార్షిక రక్షణ పక్షోత్సవాలలో గ్రూప్1 భూగర్భ గనుల్లో రక్షణ విభాగంలో ఆర్‌కె 7 గని మొదటి బహుమతి, స్టవ్వింగ్ విభాగంలో రెండో బహుమతి సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు జిఎం శ్రీనివాస్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, ఆయన చేతుల మీదుగా గని ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి బహుమతులు అందుకున్నారు.ఉద్యోగులు పనిచేసే ముందు ఒక క్షణం తమకు ఏమైనా ప్రమాదం ఉందా అని ఆలోచించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన రక్షణ ప్రమాణాలతో అధిక ఉత్పత్తి సాధించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని బహుమతులు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, గుర్తింపు సంఘం నాయకులు వీరభద్రయ్య, కిషన్ రావు, రక్షణ అధికారి సంతోష్ రావు, పిట్ కార్యదర్శి సారయ్య, సంక్షేమ అధికారి శాంతన్ తదితరులు పాల్గొన్నారు.



## సానుకూల మార్పుల కోసం స్వేరో కోర్ నిరంతరం కృషి

### స్వేరో కోర్ ఛీఫ్ కమాండర్ బాబు నాయక్


**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** సమాజంలో సానుకూల మార్పుల కోసం స్వేరో నిరంతరం కృషి చేస్తుందని స్వేరో కోర్ ఛీఫ్ కమాండర్ బాబు నాయక్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని ప్రాణహిత భవన్ వద్ద స్వేరో నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో కోర్ ఛీఫ్ కమాండర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుశిక్షిత స్వేరో కోర్ సైనికులను తయారు చేసే లక్ష్యంతో స్వేరో కోర్ నాయకత్వంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమసమాజ స్థాపన కోసం 33 జిల్లాల్లో పర్యటిస్తూ స్వేరో వారియర్స్‌ను సిద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ నియోజకవర్గంలో సమావేశం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వేరో కోర్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ దిశగా యువతను సన్మార్గంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. స్వేరో కోర్ లక్ష్యాలను మరింత బలోపేతం చేయడానికి సిర్పూర్ నియోజకవర్గంలో బలమైన పునాది అవసరమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఆయా మండలాల ముఖ్య స్వేరో నాయకులు పాల్గొన్నారు.



## సేవా మార్గంతోనే మనిషి పరిపూర్ణం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**సేవా మార్గంతోనే మనిషి జీవితం పరిపూర్ణంగా మారుతుందని సత్యసాయి సేవా సంస్థల కార్యవర్గ సభ్యులు చింతపండు సత్తయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఆశ్రమ పాఠశాలలతో పాటు మస్కాపూర్,సుర్జాపూర్,సత్తనపల్లి, బీర్నంది,జడ్పీహెచ్ఎస్,మస్కాపూర్ కేజీబీవి స్కూల్‌లలో మానవుని పరిపూర్ణ జీవనంలో కృతజ్ఞత పాత్ర పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాణకోటీ జీవజాతుల్లోకెల్లా మానవ జాతి ఉత్తమమైనదని అన్నారు.ప్రకృతిలో ప్రతీ జీవి ఇతర జీవులపై అధారపవలసిందేనని, దాంతోనే మనుగడ సాధ్యమన్నారు.మనిషి పట్ల,ప్రతి ప్రాణుల పట్ల దయార్థ హ్రుదయం కలిగివుండాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ సేవమార్గం అలవర్చుకుని,కృతజ్ఞతా భావంతో నిష్కల్మషంగా ఉన్నపుడే పరిపూర్ణ జీవితం ఆశ్వాదించచ్చని పేర్కొన్నారు. ఎంఈవో సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు,జీవెల్పీ ప్రసాద్, ఉపాధ్యాయులు మునీందర్,అంజయ్య, పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా విడుదల



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :**సిర్పూర్ టి మండల పరిధిలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను విడుదల చేసినట్లు ఎంపిడిఒ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన వివరాలను వెల్లడిస్తూ, అర్హులైన ఓటర్ల తుది జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల తుది జాబితాను కూడా ప్రకటించామని చెప్పారు. ఈ జాబితాను మండల ఎంపిడిఒ కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటర్లు తుది ఓటరు జాబితాను పరిశీలించి తమ వివరాలు సరిచూసుకోవాలని సూచించారు.

## వృత్తి శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :**మహిళలు వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకొని తమ కాళ్లపై తాము నిలబడాలని, ఉపాధి పొంది నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ లోని సిఇఆర్ క్లబ్, నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2024, 25 ఆర్థిక సంవత్సరంలో టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ డిటిపి వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళలకు బుధవారం రాత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 619 మంది శిక్షణార్థినులలో 530 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమరాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షల ద్వారా నైపుణ్యం బయటపడుతుందని, మహిళలు ఆసక్తితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఒ మురళి, సింగరేణి సేవా సమితి చీఫ్ కోఆర్డినేటర్ డి ఎస్ శివకుమార్ల్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు అధునాతన విద్యను అందించాలి

### ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు సత్యనారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** ఉపాధ్యాయులకు విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా అధునాతనమైన విద్యను అందించాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్‌జెడి) సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ పెట్రోల్ పంప్ పాఠశాలను ఆయన ఆసత్మీకంగా తనిఖీ చేశారు. తీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా పాఠ్యపుస్తకాలు , గ్రంథాలయాల పుస్తకాలను ప్రతీ రోజు అరగంట పాటు శ్రద్ధతో చదవడం అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్, పెంచికల్ పేట్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, తోట రమేష్‌బాబు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ప్రమీల దేవి, పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అడ్డగూరి భూమన్న, సెక్రటరీగా యాద పుల్లయ్య, కోశాధికారిగా పూదూరి రాజయ్య ఎంపికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా దుర్గాప్రసాద్, సహ అధ్యక్షులుగా కె. బుచ్చయ్య, వైస్ ప్రసిడెంట్‌గా శారద, జాయింట్ సెక్రటరీగా ఎన్. లచ్చన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. భాస్కర్, పబ్లిసిటీ సెక్రటరీగా చరణ్ దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఆస్ట్రానమీ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఖగోళ పరిజ్ఞానం

## మంత్రి జూపల్లి



**ప్రజాపక్షం/సోన్ :**సోన్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను రాష్ట్ర పొహిబిషన్ ఎక్సైజ్ శాఖల మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు బుధవారం సాయంత్రం సందర్శించారు.ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు,నమూనాలను మంత్రి,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ,వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు.ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని,భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతరని మంత్రి అన్నారు.అనంతరం గ్రామ శివారులోని వరి,పత్తిపంట పొలాలను మంత్రి పరిశీలించారు.ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,బైంసాసబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి డీఈవో భోజన్న,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎంపిడివో చిక్యాల రత్నాకర్ రావు సూచించారు.బుధవారం మండలంలోని బాధనకుర్తి గ్రామంలో ఎంపిడివో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు,కమిటీ సభ్యులు,మేస్త్రీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్దేశించిన గడుపులోగా పూర్తి చేసుకోవాలని అన్నారు.నిర్మాణం దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు మేస్త్రీలు పనుల్లో వేగం పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్ డిపార్టుమెంట్ ఏఈ,పంచాయతీ కార్యదర్శి సురేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అర్చకత్వ శిక్షణ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు,జిల్లా కేంద్రంలోని మహాదేవ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.సద్గురు శివ రాజయోగి కృష్ణ స్వామీజీ మార్గ నిర్దేశకత్వంలో ఈ కార్యక్రమంలో అర్చకత్వం,సంస్కార శిక్షణ అంశాలపై శిక్షణ ఇస్తారని రాజా శ్యామల పీఠం ప్రధాన అర్చకుడు ఆచార్య వేణు తెలిపారు.ఈ శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ట్రస్టులు,ఆలయాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి ఉన్నవారు మరింత సమాచారం కోసం 9908568568 నంబర్‌కు సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## కళాశాలల్లో మధ్యాహ్న భోజన్న పథకాన్ని అమలు చేయాలి

### వాగ్మారే మహేందర్ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు డిమాండ్




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రాష్ట ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పిడిఎస్‌యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో టిఫిన్ డబ్బాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వి.మహేందర్ మాట్లాడుతూ.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థుల చదువులు ఆర్థాకలి చదువులుగా కొనసాగుతున్నాయని అన్నారు.కళాశాలల్లో భోజన సదుపాయం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు మధ్యాహ్నం కళాశాలకు డుమ్మా కొడుతున్నారని, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్ళి తిరిగి రావడం లేదని,ఇంకొందరు బయట పానిపూరిలు,సమోసాలు తింటూ అర్థాకలితో చదువుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆకలితో కడుపు మందుతుంటే విద్యార్థులు తరగతిలో పాఠాలు ఎలా వింటారని ప్రశ్నించారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర మాని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన్న పథకాన్ని అమలు చేసి విద్యావ్యవస్థపై ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.లేకపోతే రాను రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు పవార్ కిరణ్ కుమార్,పిడిపియు నాయకులు అర్చన,కావ్య,సిద్ధార్థ్ తో పాటు రెండు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య వద్దు.. ఆలోచనే ముద్దు




**ప్రజాపక్షం/కుంటాల :**ఆత్మహత్య వద్దు ఆలోచనే ముద్దు అని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బంగారు సుధీర్ అన్నారు.బుధవారం మండలంలోని సూర్యపూర్ గ్రామంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవంను పురస్కరించుకుని రైతు వేదికలో మనో వైద్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. .ప్రజల్లో కలుగుతున్న భయాలు,ఆత్మహత్యల మీద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అబ్దుల్ రహీం,ఏపీవో గట్టుపల్లి నవీన్,పంచాయతీ కార్యదర్శి రాజు,విడిసి అధ్యక్షుడు శివాజీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో హైదారాబాద్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ మేరకు బుధవారం ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలో ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతామణి శ్రీనివాస్ కృష్ణ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసారపు నవీన్, జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, రాజేశ్, ఎల్లయ్య, మల్లేష్,శేఖర్,రాజశేఖర్,విమల్‌పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి



**ప్రజాపక్షం/బాసర :**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ మంత్రి,జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణ కుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.తర్వాత ఆయన మహంకాళి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.అనంతరం మంత్రి జూపల్లి,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అధికారులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.బాసర ఆలయ అభివృద్ధిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని వివరించారు.ఈ కార్యక్రమంలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్,ఆలయ ఈవో అంజనా దేవి,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బి.లావణ్య



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లాకు చెందిన బి.లావణ్య,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ నియామకాన్ని ఫోరం చైర్మన్ శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు.తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం,సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆమెను ఆదేశించారు.ఈ పదవిలో లావణ్య తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.లోకేశ్వరం లోని బిజెపి నాయకులు,సంఘ సభ్యులతో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత ఐలమ్మ అని భూమికోసం ముక్తి కోసం పోరాటాలు చేశారని రజాకర్ల గుండెల్లో గుబులు పుట్టించారని ఆమె చేసిన మరిన్ని త్యాగాలని పోరాటాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న చిన్న రావు,మెండే డే శ్రీధర్ రామచందర్ రావు,చాకలి సంఘం పెద్దలు భూమన్న జోజారం పాల్గొన్నారు.

**కుంటాల :**చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో పడకంటి దత్తాద్రి,గడ్డం గజేందర్,కాశీరాం సదాశివ్,దేవేందర్,కళ్యాణ్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**బైంసా :**బైంసా పట్టణంలోని విశ్రాంతి భవనం ముందర చాకలి ఐలమ్మ వర్ధంతి రజక సంఘం జన సేన పార్టీ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ కుల వృత్తిని చేసుకుంటూ వ్యవసాయం చేసింది ఐలమ్మ విసునూరు దొర పెత్తనాన్ని ప్రశ్నించి పోరాడింది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర వహించారు. రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్,సాయినాథ్,గడ్డం భూమన్న,బాబు దళిత సేన నాయకులు యశ్వంత్ బాన్సోడేతదితరులు పాల్గొన్నారు.

## స్కూల్లో నోటుబుక్కులు పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని బామ్నికే గ్రామంలోని పాఠశాలలోని బర్దిపురం సుధాకర్ సతీమణి పుట్టిన రోజు సందర్భంగా నోట్ బుక్‌లు పెన్నులు పెన్సిలు పంపిణీ చేశారు.గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ వృధా ఖర్చు చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు పెన్సిల్లు,నోటుబుక్కులు పంచడంతో సుధాకర్‌కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన పల్లా సుందర్‌రాంరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రచ్చ ఎల్లప్ప తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతిక దేహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి నివాళులు అర్పించారు. వారి వెంట మండల ప్రధాన కార్య దర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు విజయ్, మల్లేష్, గోపాల్‌దాస్, సోమిరెడ్డి, నర్సింహులు, రవి, వీరన్న, రాజు, పద్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని కన్యాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని ఐలయ్య (35) రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన బుధవారం నరసింగాపురం గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ఐలయ్య ఏపీ28బీసీ 7492 నెంబర్‌గల బైక్‌పై అతివేగంగా అజాగ్రత్తగా వెళ్తూ నరసింగాపురం గ్రామం వద్ద అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయాన్నారు. వెంటనే అతన్ని 108 అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ యాకయ్య మృతిచెందాడన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘానికి మండల ఉపాధ్యక్షుడు రాజీనామా

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో తెలంగాణ అంబెద్కర్ సంఘం మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బానాల సతీష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో 2025 సెప్టెంబర్ 2 న తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో మండల ఉపాధ్యక్షునిగా బాణాల సతీష్ అనే నాకు పదవి ఇచ్చారు కానీ ఆ మండల కమిటీ ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు ఏర్పుల శ్రీహరి అనుమతి లేకుండా వేయడంతో ఆ సంఘంలో పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని, రాష్ట్ర కమిటి తెలిపినందున నా ఉపాదృక్ష పదవికి రాజీనామా చేస్తూ నాకు మంగపేట తెలంగాణ అంబేద్కర్ సంఘం కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలుపుతున్నాను.

# అరుదైన వ్యాధికి డాల్ఫిన్‌లో క్లిష్టమైన శస్త్రచికిత్స




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 72 రోజుల పసిబిడ్డ ప్రాణాన్ని కాపాడుతూ హనుమకొండలోని డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది.సంగెం మండలం ముప్పడివరం గ్రామానికి చెందిన స్వాతిరాజు దంపతుల బిడ్డకు జన్మనుంచే అరుదైన వ్యాధి ఉందని తెలియక, చాలా హాస్పిటల్స్ లో చూపించినా లాభం లేకపోవడంతో, ఎవరో చెపితే డాల్ఫిన్" హాస్పిటల్ కి వచ్చార్ను. ఆ శిశువుకి అరుదైన బిలియరీ అట్రీసియా అనే ప్రాణాంతక లివర్ వ్యాధి ఉందని గుర్తించిన డాల్ఫిన్ హాస్పిటల్ వైద్యులు, ఇప్పటివరకు వరంగల్ లో చెయ్యని ఆపరేషన్ చెయ్యాలని చెప్పి, హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేదు అని ధైర్యం ఇచ్చి, వరంగల్ లో తొలిసారిగా క్లిష్టమైన శస్త్రచికిత్స చేశారు.దీంతో కిత్స తర్వాత ప్రత్యేక వైద్య పర్యవేక్షణతో శిశువు పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ కావడం తల్లిదండ్రుల ఆనందానికి కారణమైంది. ఈ చికిత్సలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ నళిని, డాక్టర్ సిద్ధార్ధల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగాడాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్, చిన్నారుల చికిత్సలో నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ముందంజలో ఉందని, అత్యంత క్లిష్టమైన కేసులను కూడా విజయవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

## వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో 'బిసి మేలుకో- నీ రాజ్యం ఏలుకో'

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**తెలంగాణ వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో మేల్కొని చైతన్యంతో సంఘటితంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారము వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దొరల భూస్వాముల దోపిడీకి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమికోసం సామాజిక న్యాయం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికే చాటిన నిప్పు కణిక ఐలమ్మ అని కొనియాడారు. ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులైనారని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచ బడ్డాయన్నారు. నిజామ్ రాచరిక వ్యవస్థ అంతమై హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమై 77 సంవత్సరాలు కావస్తున్నా భూమి సమస్య ఉపాధి సమస్య కుల వివక్ష పోలేదని, దోపిడి వ్యవస్థ అంతం కాలేదని రాజ్యాధికారం నయా భూస్వామ్య పెట్టుబడి దారి అగ్ర కులాల చేతిలో బందీ అయిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలందరు ఐలమ్మ పోరా స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం సమసమాజం కోసం పోరాడమే ఆమెకు నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు అన్నారు. సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న, మహేష్, శ్వేత రాజేష్, లడ్డు సునీల్, ఆనంద్ స్వాతి పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో గళమెత్తిన ఒబిసి మహిళ లోకం



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్య దీప్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నగరంలోని హనుమకొండ హరిత కాకతీయ ప్రాంగణం మహిళల చైతన్య నినాదాలతో మార్మోగింది. బుధవారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో జిల్లా ఒబిసి చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభకు మహిళలు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవడంతో ప్రాంగణం సాయుధ పోరాట నినాదాలతో హోరెత్తింది. భారీ ఎత్తున జరిగిన మహిళా చైతన్య సదస్సుకు మాజీ కూడా చైర్మన్, ఒబిసి చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సదస్సుకుఒబిసి ఉపాధ్యక్షురాలు డాక్టర్ టి. విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్.గడ్డం భాస్కర్ మరో అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిసి మహిళ చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్,ఒబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మేధావులు, ఉద్యోగులు, అధ్యాపకులు, సామాజిక ఉద్యమకారులతో కలిసిఒబిసి ఏర్పాటు చేశామన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసిందనీ గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో సగం సీట్లు బిసిలకు వచ్చేలా పోరాడాలవి,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిబిల్లు ప్రకారం పెరిగే సీట్లతో 153 స్థానాల్లో 51 మంది మహిళలు ఉండబోతున్నారన్నారు.51 మందిలో 26 సీట్లు బిసి మహిళలు సాధించేలా కొట్లాడాలని మహిళలకు చెప్పారు.ప్రభుత్వం స్కాలర్ షిప్స్ ఇవ్వకబిసి విద్యార్థులు నష్టపోతున్నారు.స్కాలర్ షిప్స్, ఉద్యోగాలు, ఎమ్మెల్యే సీట్లు సాధించేలా మహిళల్లో చైతన్యం రావాలనీ మాజీ కూడా చైర్మన్, ఒబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,ఒబిసి నాయకులు ,విద్యార్థినిలు,మహిళలు, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం

### సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాప్రబాకర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం అని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాప్రబాకర్ పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాదించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిక్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ పూల మాల వేసినివాళులర్పించారు. తొలి భూ పోరాటానికి సామాజిక న్యాయానికి నాంది పలికిన ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ, అని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఐలమ్మ, వీరత్వాన్ని ప్రతి ఒక్క రు ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. .

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు

**ప్రజాపక్షం /జనగామ :**నిర్దేశించిన లక్ష్యాల మేరకు వివిధ పథకాల కింది రుణాలు అందించడంతో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్‌ల కంట్రోలర్లతో బ్యాంక్ రుణాలు ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం డిసిసిడిఎల్‌ఆర్‌సి నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోటీ మంది మహిళలు ఆశలు తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహిళా సంఘబూలకు మరింత రుణాలు, ముద్ర, గృహ, పిఎం స్వనిది రునాలు ఇవ్వాలని సూచించారు. మత్స్యకార సంఘాలకు, పశుసంవర్ధక, హస్తకల రంగాలకు కూడా రుణాలు ఇవ్వాలన్నారు. పిఎం కుసుం, ఇందిరి మహిళా శక్తి, వ ంటి పథకాల అమలులో బ్యాంక్‌లు సహకరించాలన్నారు. జిల్లా వా ర్షిక బడ్జెట్ ప్లాన్ 202526 ప్రకారం మొత్తం లక్ష్య 5432.14 కో ట్లు కాగా ముగిసిన త్రైమాసికంలో 1206.88 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. పంట రుణాల కింద 398.18 కోట్లు, మహిళా సంఘాలల కు 107.41 కోట్లు, వ్యవసాయ రుణాలు మొత్తం 897.83 కోట్లు, అప్రధాన్యత రంగానికి 309.05 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్ఎఫ్‌బిఎస్ పథకం మీద విస్తృత్త అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో చేపట్టే సామాజిక కార్యక్రమాల్లో బ్యాంక్ అధికారులు సై తం బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వ సంత, ఎల్డీఎం మూర్తి, ఆర్‌బిఐ ఏజిఎం యశ్వంత్‌సాయి, నాబార్డు ఏజిఎంరవి, డిఎఓ అంబికా సోనీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి జెన్‌కో ఉద్యోగి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్ పల్లి గ్రామానికి చెందిన జెన్కో ఉద్యోగి వెన్నపురెడ్డి సందీప్ రెడ్డి(38) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జెన్కోలో సోమవారం విధులకు హాజరై తిరిగి వచ్చిన ఆయన కుటుంబంలో జరిగిన చిన్నపాటి సమస్యల కారణంగా మనస్థాపం చెంది పురుగుల మందు సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతునికి భార్య,కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగింది.

## వినూత్నంగా ఉపాధ్యాయుడికి బస్సులో సన్మానం

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతీ రోజు బస్సులో కలిసి ప్రయాణించే ఉపాధ్యాయ మిత్రులు తమ స్నేహాన్ని, ఆప్యాయతను వ్యక్తం చేసే విధంగా వినూత్నంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొర్రూరు మండలంలోని ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఊరుగొండ రఘు మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా ఆయనతో పాటు ప్రతీ రోజు ప్రయాణించే పాలకుర్తి మండలానికి చెందిన సోమాని నాయక్, ప్రవీణ్, పెద్దవంగర మండలానికి చెందిన రాజేందర్, వెంకటేశ్వర్లు, తొర్రూరు మండలానికి చెందిన రవీందర్, వెంకటేశ్వర్లు, అశోక్‌లు కలిసి బస్సులోనే సన్మానించారు.